18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | పేజీలు 11

## వైభవంగా కల్యాణ వేంకటేశ్వరస్వామివారి గరుడసేవ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామివారి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన శనివారం రాత్రి విశేషమైన గరుడ వాహనసేవ రాత్రి 7గంటల నుండి వైభవంగా జరిగింది. స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, కేరళ కళాకారులవాయిద్యాలు, మంగళ ాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించు కున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనోత్సవం అతి ముఖ్యమైనది. గరుడ వాహనంపై ఉన్న శ్రీవారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. వాహనసేవలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి దంపతులు, చంద్రగిరి ఎమ్మెల్యే

మిగతా 2లో

# నాయకుల వ్యవహార శైలిపై అధిష్ఠానం దృష్టి



మైనింగ్‌లో అడ్డంకులు..

అగ్రి గోల్డ్ వ్యవహారం..!

**గూడూరు, మేజర్‌న్యూస్:**

మైనింగ్ కార్యకలాపాలలో గత ప్రభుత్వ వ్యవహార శైలితో భారీగా అక్రమాలు చోటు చేసుకోగ సరిదిద్దే కార్యక్రమం ఒక పట్టాన కుదరక పోవడం.. నాయకుల వ్యవహార శైలితో వెల్లువెత్తుతున్న విమర్శల మధ్య పార్టీ అధిష్టానం నాయకుల వ్యవహార శైలిపై దృష్టి సారించినట్లు తెల్సింది. మైనింగ్ వ్యవహారలకు తోడు అగ్రిగోల్డ్ వ్యవహారాల్లో తల దూర్చి పార్టీకి చెడ్డపేరు తెస్తున్న నాయకులపై నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారానికి తోడు పార్టీలో క్రీయాశీలకంగా ఉన్న నాయకుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెల్సింది. గత ప్రభుత్వంలో డివిజన్‌లో చోటు చేసుకున్న అక్రమాలతో మైనింగ్ వ్యాపారులు, డీలర్లు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానంగా క్వార్ట్జ్, సిలికా, నది ఇసుక వ్యవహారాల్లో పెద్ద ఎత్తున

మిగతా 2లో

### వెండి అంబారీలపై స్వామి అమ్మవార్ల

# పుర విహారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం పార్వతీ పరమేశ్వరులు వెండి అంబారీలపై అధిరోహించి పురవిధుల్లో భక్తులకు దర్శనం కల్పించారు.





ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలను అలంకరించారు. పూజాది కార్యక్రమాలు నిర్వహించి సిద్ధం చేసిన వెండి అంబారీలపై అధిష్టింప చేశారు. మంగళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు. మ్రో గుతుండగా పురవిధుల్లోకి స్వామి అమ్మవార్లు అరుదెంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

### రూ.3996 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలకు

# జడ్పీ స్థాయి సంఘం ఆమోదం

**జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3996 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలకు జిల్లా జడ్పీ స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్మన్ అధ్యక్షతన 1, 2, 4, 7 ప్లానింగ్, ఫినాన్స్, వర్క్స్, రూరల్ డెవలప్మెంట్, విద్య, వైద్యం జెడ్పి స్థాయి సంఘం సమావేశాలు, ధనుంజయ రెడ్డి అధ్యక్షతన 3వ వ్యవసాయం స్థాయి సంఘం, భారతి అధ్యక్షతన 5వ మహిళా సంక్షేమం రక్షణ స్థాయి సంఘం, రమ్య అధ్యక్షతన 6వ సాంఘీక సంక్షేమం స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలోజడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడు, డిప్యూటీ సిఈఓ జుబేదా బేగం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో జెడ్పి నిధుల ద్వారా గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య, వ్యవసాయ, మహిళా సంక్షేమం, రక్షణ మరియు ఇతర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించామన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ పరిధిలో చేపట్టిన ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్డిఏ ద్వారా ఉమ్మడి చిత్తూరు

మిగతా 5లో

## సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత: ఎస్పీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తిరుపతి జిల్లాకువస్తున్నారు. జిల్లా పోలీసు విభాగం కట్టు దిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నేటి ఉదయం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి ఆర్‌సిర్‌కళ్యాణ మండపంనుకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఆర్.సి.ఆర్ కళ్యాణ మండపం వరకు కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. రేణిగుంట విమానాశ్రయం నుండిపరిసరాలలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రతి ప్రాంతంలో సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇస్తూఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని కోణాల్లో కట్టుదిట్టమైమ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవిమనోహరాచారి శాంతి భద్రతలు డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఇంటెలిజెన్స్ అధికారులు పాల్గొన్నారు.

### స్కూల్ బస్సులు, వ్యాన్లు

# రికార్డుల తనిఖీలు

**పుత్తూరు, సూళ్లూరుపేట మోటార్ వెహికిల్ అధికారులు పోలీస్ సంయుక్తంగా స్కూల్ బస్సులు తనిఖీలు**

**స్కూల్ బస్సుల లీగల్ కండిషన్స్, బస్సుల ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తనిఖీ**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా స్కూల్ బస్సులు 40మించి వేగం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీఈ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. స్కూల్ పిల్లలు భద్రత దృష్ట్యా స్కూల్

మిగతా 2లో





## వైభవంగా కల్యాణ వేంకటేశ్వరస్వామివారి గరుడసేవ

(మొదటిపేజీ తరువాయి)

పులివర్తి నాని దంపతులు, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ ప్రత్యేకాధికారి, సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు, వ్యాన్లు రికార్డుల తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)



యాజమాన్యం ఎప్పటికప్పుడు డ్రైవర్‌పై నిఘా పెట్టాలని స్కూల్ బస్సులో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే వాళ్ల మీద కూడా చర్యలు తీసుకుంటానికి వెనకాడడం ఉండదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు డీఎస్పీ రేణిగుంట రవికుమార్ డీఎస్పీ పుత్తూరు పుత్తూరు ఎంవీఐ చంద్రశేఖర్, సూళ్లూరుపేట ఎంవిఐ అనిల్ జిల్లాలోని సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు మాయం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు రాకుండా ఉంటాయని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్‌గౌడ్ తెలిపారు. శనివారం డిఎల్పిఓ పి.వెంకట రమణ, ఎస్డబ్ల్యుపిసి డిఆర్పి రవిలతో కలిసి ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాలను సేకరించి వాహనాల ద్వారా చెత్త నుండి సంపద ఉత్పత్తి కేంద్రాలకు తరలించారు. ఇంటింటికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడుతూ ఇళ్ల వద్ద, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు, అంటు రోగాలు రాకుండా ఉండాలంటే ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.తడి చెత్త - పొడి చెత్త, పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయని దోమల నివారణకు ఇండ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా కూడా చూడాలన్నారు.ఆయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, వివోఏలు కాలెమ్మ, సుమలత, సిబ్బంది ఉన్నారు.



## తడి చెత్త, పొడి చెత్త సేకరణపై పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నిర్వహిస్తున్న తడి చెత్త పొడి చెత్త సేకరణ పనులపై గూడూరు డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ పరిశీలించారు. శనివారం మండలంలోని వాకాడులో నిర్వహిస్తున్న తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు, అదేవిధంగా ఆ రోడ్లు చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించారు, వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ సమీపంలో దుగరాజ పట్నం వెళ్లే రహదారి పక్కన సుమారు 20 మంది పైగా మత్స్యకార మహిళలు రోడ్ల పైన చేపలు అమ్ముతుండడం చూసిన డిఎల్పిఓ రమణ చేపలు పూర్తయిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా వున్న చెత్త చెదారం ఉండకూడదని హెచ్చరించారు, ఈ ప్రాంతంలో చెత్త చెదారం ఉంటే కఠినంగా చర్యలు తీసుకుంటామని చేపల నిర్వహదారులకు తెలిపారు. ముఖ్యంగా తడి చెత్త పొడి చెత్త సేకరణ పనులపై శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట మండల పరిషత్ ఈఓ పిఆర్డి ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, నాయకుడు వెంకటయ్య తదితరులు ఉన్నారు.



## నాయకుల వ్యవహార శైలిపై అధిష్టానం దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

అవకతవకలు జరిగినట్లు ఇప్పటికే వీటిపై వేసిన దర్యాప్తుల్లో తేటతెల్లం అయింది. ఆ వ్యవహారాలపై సమగ్ర విచారణ అనంతరం చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు పూర్తి కావస్తున్నా మైనింగ్ వ్యవహారాల్లో ఒక విధానం రూపకల్పన చేయడంలో ప్రభుత్వం నిమగ్నమై ఉన్న తరుణంలో నాయకులు ఎక్కడకక్కడ అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్న తరుణంలో పార్టీ అదిష్టానం ఆ దిశగా దృష్టి సారించినట్లు తెల్సింది. గూడూరు డివిజన్‌లోని సైదాపురం, గూడూరు, చిల్లకూరు మండలాల్లో క్వార్ట్జ్, చిల్లకూరు, కోట వాకాడు మండలాల్లో సిలికా ఖనిజం సమృద్ధిగా లభిస్తుంది. ఇదే విధంగా కోట,వాకాడు, చిట్టమూరు, నాయుడుపేట మండలాల్లో నది ఇసుక అక్రమ రవాణ పెద్ద ఎత్తున సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్వార్ట్జ్ ఖనిజం వ్యవహారంలో ఇప్పటికే పెద్ద తలకాయలు ఉన్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఒక స్పష్టమైన విధానం రాక మునుపే ప్రజా ప్రతనిధులు ప్రమేయంతో అక్రమ రవాణ జోరుగా సాగుతున్నట్లు. ఆరోపణలు ఉన్నాయి. కొందరి ప్రమేయంతో అధికారులు అక్రమ రవాణను పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఎండిఎల్ వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారు. అదే విదంగా సిలికా ఖనిజం విషయంలోనూ సాగుతున్న తీవ్ర జాప్యంతో వ్యాపారులు కుదేలై పోయారు. ఎండిఎల్ నుంచి మైన్ అనుమతుల వరకు కొందరి ప్రమేయంతో సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా వైకాప నాయకుల ప్రమేయంపై అధిష్టానానికి పుంకాను పుంకాలుగా ఫిర్యాదులు వెళ్లినట్లు తెల్సింది. గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన వాళ్లే ఇపుడూ వ్యవహారం నడుపుతున్నట్లు ఆ ఫిర్యాదుల్లో ప్రధానంగా పేర్కొన్నట్లు సమాచారం. దీనిపై అధిష్టానం స్థానిక నాయకత్వం నుంచి ఇటీవల సమాచారం సేకరిస్తున్నట్లు తెల్సింది. ఈ వ్యవహారాల్లో ఎవరెవరు తలమునకలై ఉన్నది వారి వివరాలు తీసుకుంటున్నట్లు తెల్సింది. ఇప్పటికే నిఘా వర్గాలు అందించిన సమాచరంతో నాయకుల సమాచారాన్ని క్రోడీకిరంచుకునే పనిలో ఉన్నట్లు తెల్సింది. ఇటీవల రాష్ట్రంలో సంచలనంగా మారిన అగ్రి గోల్డ్ భూముల్లో ఖనిజ అక్రతవ్వకాలు, కలప, ఎర్రచందనం అక్రమ నరికివేతపై కూడ దృష్టి సారించినట్లు తెల్సింది. నాయకుల ప్రమేయంతో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తుండగా దాన్ని పార్టీకి అంటగట్టే ప్రయత్నాలు సాగుతుండడంపై తీవ్రంగా స్పందిస్తున్నట్లు తెల్సింది. గూడూరు ప్రాంతంలోని అగ్రి గోల్డ్ భూముల్లో క్వార్ట్జ్ ఖనిజం, కలప నరికివేత విషయంలో స్థానికంగా కొందరు నాయకులను ఉపయోగించుకుని ఒక ప్రజా ప్రతినిధి వ్యవహారం నడిపినట్లు అధిష్టానంకి నిఘా వర్గాల నివేదికల్లో పంపినట్లు తెల్సింది. దీంతో పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న నాయకులు ఎవరెవరు అన్న దానిపై వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్రమాల్లో ప్రమేయం ఉంటే ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకునేందుకు అధిష్టానం సిద్ధంగా ఉన్నట్లు తెల్సింది. పార్టీ అధిష్టానం ఇక్కడ వ్యవహారాలపై దృష్టి సారించినట్లు తెలియడంలో పార్టీ నాయకుల్లో టెన్షన్ మొదలైనట్లు సమాచారం.

## శివరాత్రి ఉత్సవాల పోస్టర్లు విడుదల

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ గంగా పార్వతీ సామెత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి బ్రమ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా: ఎన్ . విజయశ్రీ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను ఘనం గా నిర్వహించేందు ఆలయానికి ముప్పాళ్ళ శ్రీ హరి రెడ్డి ఆధ్వర్యంలో 7 మంది సభ్యుల ను నియమించండం జరిగింది. ఈ ఉత్సవాల్లో భక్తులకు ఏ లాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. శివరాత్రి విజయానికి తెలుగు దేశం పార్టీ నాయుకులు కమిటీకి సహాకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చెంగాళ్ళమ్మ ఛైర్మెన్ ముప్పాళ్ళ వెంకదేశ్వర రెడ్డి, సుదాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎ.రమేష్, మాధవ నాయుడు, నాయకులు, కిషోర్, ఆలీ, కార్యకర్తలు, పాలన్నారు.



## అనాథలకు అల్పాహారం పంపిణీ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక ఖాదికాలిని నందు లయన్స్‌క్లబ్ అఫ్ తిరుపతి ఆధ్వర్యంలో అనాథలకు, అలాగే ఏ ఆసరా లేని అంగవైకల్యం గల సుమారు 200 మందికి అల్పాహారం, మినరల్ వాటర్ ఉచితంగా అందజేశారు. లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీనివాస అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవలో భాగంగా తిరుపతిలోని వివిధ కాలనీలలోగల అనాథలకు, బిక్షగాళ్లకు ఉదయం అల్పాహారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆధ్వర్యంలో రాబోయే రోజులలో విన్నూత్నమైన సేవా కార్యక్రమాలతో పేదవారికి అండగా ఉండేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాధం, సభ్యులు బాసికార్ల రఘు, శాంతి, లోహిత్ పాల్గొన్నారు.



## చెందోడులో ఇంటి నుంచి చెత్త సేకరణపై స్పెషల్ డ్రైవ్

**కోట, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి చెత్తను సంపద కేంద్రాలకు తరలించే రెండు రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని డి ఎల్ పి ఓ వెంకటరమణ శనివారం చెందోడులో ప్రారంభించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాలలో రెండు రోజులు ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో డిఎల్‌పిఓ కోట మండలం చెందోడు గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. చెందోడులో ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఎల్‌పిఓ మాట్లాడుతూ శని ఆదివారాలు రెండు రోజులు పంచాయతీలోని ప్రతి అధికారి ఉదయం 6 గంటలకే విధులకు హాజరు కావాలన్నారు. ఈ రెండు రోజులు ప్రతి గృహం నుంచి 100% ఇంటి నుంచి చెత్తను సేకరించే పని చేయాలన్నారు. అలాగే గ్రామాలలో రోడ్డు పక్క ఉన్న చెత్తని, పేడదిబ్బలను చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద వల్ల గ్రామాలకు ఆదాయం చేకూర్తుందన్నారు. అంతేకాకుండా గ్రామాలలో ఆరోగ్యకర, పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు. అలాగే ఈ రెండు రోజులు ఎన్ని గృహాల నుంచి ఎంత చెత్త సేకరించారో , ఎంతమంది హరిత రాయిబారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారో యాప్ లో అప్లోడ్ చేయాలి అన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలు ఏ గ్రామాలు ఉన్నాయో, ఆ గ్రామాలలో తయారవుతున్న సంపద ఎంత అనేది ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెందోడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్, చెందోడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వివేకానంద హైస్కూల్లో 44వ వార్షికోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎంతో ఆహ్లాదకరంగా జరుగుతున్న వివేకానంద పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం కలగడం ఆనందంగా ఉందని తెలుగు సినీనటి గీత సింగ్ తెలిపారు. గూడూరు పట్టణంలోని వివేకానంద పాఠశాలలో 48వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ సాటిన విద్యార్థినివిద్యార్థులకు ఆహ్వానితు లు సినీనటి గీత సింగ్ చేతుల మీదుగా పురస్కార సర్టిఫికెట్లు అందజేశారు. సినీనటి గీతసింగ్ మాట్లాడుతూ ఈ పాఠశాల యాజమాన్యం కన్నబిడ్డలను ఎలాచూసుకుంటరో అలా విద్యార్థిని విద్యార్థులను చూసుకుంటున్నారని కొనియాడారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 48 సంవత్సరాలుగా గూడూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజల ఆదరాభిమానాలను ఒక పాఠశాల పొందడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ డే అర్జీలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణం, గూడూరు మండలం, చిల్లకూరు మండలాల నుండి ప్రజలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే సునీల్ కుమార్, అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. దీర్ఘకాలంగా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారి వివరాలు తనకు అందజేస్తే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాంతినగర్ ప్రాంతానికి చెందిన కొత్తపల్లి రమణయ్య అనే వ్యక్తికి 50 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు.



## అవగాహన కల్పించి క్షయ వ్యాధిని కట్టడి చేద్దాం

### టిబి సూపర్వైజర్ రమణ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** క్షయవ్యాధి నిర్మూలనకు అందరికీ ఈ వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి క్షయ వ్యాధిని కట్టడి చేయాలని సూపర్వైజర్ రమణ అన్నారు. శనివారం ఆయన దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని వేణుంబాకం గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు, ఆ వ్యాధి దుష్ప రిణామాలుపై గ్రామ ప్రజలకు అవగా హన కల్పించి ర్యాలీ నిర్వహించారు. మార్చి 24 ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా, క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఫిబ్రవరి 17 నుండి 23 వరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలైనా రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం, దగ్గినప్పుడు గళ్ళ పడటం, ఆకలి మందగించి బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రోగం వచ్చినప్పుడు బాధపడకుండా, ఆ రోగం మనకు సోకకుండా వెంటనే ప్రాథమిక దశలోని గుర్తించి వైద్యం పొందాలన్నారు. క్షయ వ్యాధి రోగులకు ప్రభుత్వ సాయంగా నెలకు రూ.1000లు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. పై లక్షణాలు ఉన్న వారు ఎవరైనా సిహెచ్‌సి, పిహెచ్‌సి వైద్యులను సంప్రదించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పావని, సచివాలయ ఏఎన్ఎం అమరావతి, ఆశ వాలంటీర్‌లు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.



## పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పాకాల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మర్స్ రిజిస్ట్రే షన్ పొలానికి సంబంధించిన పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రే షన్ చేసుకోవాలని పాకాల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పుష్పవతి అన్నారు. పాకాల మండలంలో కే.వడ్డేపల్లి సర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో రైతుల రిజిస్ట్రేషన్ శనివారం నిర్వహించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ పుష్పవతి మాట్లా డుతూ పట్టాదారు పాసుబుక్కు కలిగిన ప్రతి రైతు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డ్, ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబర్ తీసుకుని వచ్చి రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలు పొందేవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అన్ని రకాల రైతులు కూడా ఈ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి నీ ఎందుకంటే ఎరువులు విత్తనాలు సబ్సిడీలో పొందాలన్న బ్యాంకు రుణం సున్న వడ్డీ, సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు కావాలన్నా ఇన్ ఫుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ పొందాలన్న ఏపీ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే వడ్డేపల్లి వివిఏ కౌశిక్, గాదంకి వివిఏ రమ్య, వీఆర్వో కృష్ణ పిలై, రైతులు పాల్గొన్నారు.



## పేదలందరికీ పటిష్టమైన పక్కా గృహం ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** నిరుపేదలందరికీ నివాసయోగ్యమైన పక్కా గృహం ఏర్పాటు చేయడమే మన ప్రభుత్వ లక్ష్యం అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. శనివారం నియోజకవర్గంలోని ఆరు మండలాల హౌసింగ్, సచివాలయ సిబ్బంది, మండల పార్టీ కన్వీనర్లతో అవగాహన కార్యక్రమాన్ని దొరవారి సత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయడం, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. నేటి వరకు నియోజకవర్గస్థాయిలో 6,125 గృహాలు మాత్రమే నిర్మించారని, ఇంకనూ పదివేల గృహాల వరకు అర్హులైన వారికి మంజూరు చేసే అవకాశం ఉందని, వీటన్నిటినీ పూర్తి చేయడానికి ఆయా మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, అధికారులతో సమన్వయమై అర్హులైన వారిని గుర్తించి వారికి గృహం మంజూర య్యేలా సహకరించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతంలో ఇంటి నివేశ స్థలాలకు 3 సెంట్లు,అర్బన్ ఏరియాలో 2 సెంట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.గ్రీవెన్స్ లో వస్తున్న రెవిన్యూ సంబంధం ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని తాసిల్దార్ లకు సూచించారు.గతంలో నిర్మించి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ గృహాల మరమ్మతులకు నిధులు మంజూరయ్యేలా గృహ నిర్మాణ శాఖామంత్రితో చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైల కుమారి,మండల ఉప అధ్యక్షులు గోపాల్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు.నాయుకులు ఉదయ్ కుమార్,రాజేంద్ర ప్రసాద్,ఎంపీడీవో గోవర్ధన్, ఆరు మండలాల హౌసింగ్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.






## సుబ్రహ్మణ్యం రెడ్డికి ఎమ్మెల్యే నివాళులు

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు ఏఎంసి మాజీ చైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి తండ్రి దివంగత పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. శని వారం వాకాడు గొల్లపాలెంలో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్, సినీ నటుడు చిన్నా, సీనియర్ రాజకీయ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ రాజకీయ నాయకుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకుడు, ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి, ఎర్రటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాపారెడ్డి కుటుంబ బంధు వులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులు పలువురు అధి కారులు, స్థానికులు సుబ్రహ్మణ్యం రెడ్డికి నివాళులర్పించారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన బసవనూరు

**చిట్టమూరు మేజర్ న్యూస్:** పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను చిట్టమూరు మండలం కోతలగుంట గ్రామానికి చెందిన జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బసవనూరు భాస్కర్ కలిశారు.ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన మంత్రి నాదెండ్లను నెల్లూరు ఆర్అండ్బి అతిథి గృహంలో శుక్రవారం కలిశామన్నారు.మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను గూర్చి కూడా వివరించినట్లు తెలిపారు.జనసేన పార్టీ సభ్యత్వాల నమోదులో క్రియాశీలకంగా పనిచేసిన బసవనూరు భాస్కర్‌ను మంత్రి మనోహర్ అభినందించినట్లు చెప్పారు.



## బీసీ సంఘాల నాయకులతో సమావేశం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోనీ పాత బస్టాండ్‌లో ఉన్న ఎన్జీవో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో శనివారం బహుజన లాయర్స్ ఫోరం జిల్లా విశ్రాంత జడ్జి పి.గుర్రప్ప ఆధ్వర్యంలో బీసీ సంఘాలు ఎస్టీ ఎస్టీ వివిధకుల సంఘాలు. సమావేశం జరి గింది. జడ్జి గుర్రప్ప మాట్లాడుతూ భారత దేశంలో చాలా కాలంగా పరాదీనంగా ఉంది. అంటే దానికి కులమే ప్రధాన కారణమని ఇప్పటికీ స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజలందరికీ లేకపోవటానికి కారణం కులం బ్రిటిష్ వాళ్ళు పోతే మనకు స్వేచ్ఛస్వాతంత్రం వస్తుందనుకుంటే పోను పోను కులచెరసాలలో మరింత బందీ అయ్యామని. ఆంధ్రప్రదేశ్లో రాజకీయ పరిస్థితులు అగమ్య గోచరంగా అవినీతిమయంగా అసంపూర్ణం ప్రజా సౌమ్యకరంగా ఉన్నాయని 1952 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్లో 16 అసెంబ్లీ ఎన్నికలయ్యాయని 2902 మంది ఎమ్మెల్యేలు అయ్యా రని 7 పెతందారి కులాలు 20 బీసీ కులాలు కొన్ని ఎస్సీ ఎస్టీ ముస్లిం కులాల నాయకులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని ఇంకా 111 బీసీ కులాలు100. పైగా ఎస్సీ, ఎస్టీ ముస్లిం కులాలు ఆంధ్ర ప్రదేశ్లో అసెంబ్లీలో అడుగుపెట్టలేదంటే మన ప్రజాస్వామ్యం పాక్షిక ప్రజాస్వామ్యమేగా అన్నారు. 1952 నుంచి 2024 వరకు 658. కమ్మ 549 యాదవులు 46 గౌడ్లు శెట్టి బలిజలతో సహా 68 మంది ఎమ్మెల్యేలు అయ్యారనీ ఎందుకంటే బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ఇంకా పూర్తి ఓటు చైతన్యం రాలేదు బహుజనులకు ఓటు విలువ తెలిస్తే కాపు బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కులాలు వారిగా విడిపోయి ఎన్నో కోట్ల రాష్ట్ర సంపదను కమ్మ రెడ్ల చేతుల్లో పెట్టరు. 20 బీసీ కులాలు మాత్రమే ఏపీ అసెంబ్లీలో అడుగు పెట్టాయి. ఇంకా 111 బీసీ కులాలు అసెంబ్లీలో అడుగు పెట్టలేదనీ ఎందుకంటే ఈ కమ్మరెడ్డి కుల వాద పార్టీలైన టిడిపి బిజెపి వైసిపి కాంగ్రెస్ 111 బీసీ కులాలకు దాదాపుగా 100 ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు టిక్కెట్లు ఇవ్వరు ఇంకొక దారుణమైన విషయం ఏమిటంటే రెండే రెండు కుటుంబాలు అటు ఎన్టీఆర్ కుటుంబం ఇటు వైఎస్ఆర్ కుటుంబం నాలుగు పార్టీలను తమ చెప్పు చేతుల్లో ఉంచుకున్నాయి. వేలకోట్ల రూపాయలు అవినీతికి పాల్పడు తున్నాయి రెండు కులాల నాయకులు జైలు పాలే కూడా సీఎం పదవులు చేపడుతున్నారని ప్రజా సౌమ్య వ్యవస్థలను వాళ్ళు గుప్పెట్లో ఉంచుకొని పేద ప్రజలను బహుజనులకు అన్యాయం చేస్తున్నార న్నారు ఇంకోపక్క ఈ రెండు కులాలు ఎస్సీలను విడదీస్తున్నాయి బీసీలను కలవలేకుండా గ్రూపులు చేస్తున్నాయి పెద్ద బీసీలు అన్ని చిన్న బీసీలనీఅదే మార్గంలో ఎస్టి మైనార్టీలను కట్టిపడేస్తున్నాయి. ఈ సమావేశంలో నాసీన భాస్కర్ గౌడ్ రాష్ట్ర కోకన్వీనర్ బీసీ సమన్వయ కమిటీ పరుచూరి రమణయ్య గౌడ్ తిరుపతి గౌడ్ సంఘం నాయ కులు నాయి బ్రాహ్మణ కుల సంఘం నాయకులు ఎం గురునాథం తిరగాబతిన శేషయ్య గౌడ్ ఎల్.వి సుబ్బయ్య బిసి సమన్వయ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ గెరిటి నారాయణ యాదవ్ పేరాల జయ చంద్ర. అడ్వకేట్ దట్టం ప్రసాద్ అడ్వకేట్ అనురాధ కోట అడ్వకేట్ జి శశి కుమార్ అడ్వకేట్ తిరుపతి మొరా అజయ్ కుమార్ అడ్వకేట్ తిరుపతి గుంట మడుగు వెంకటేశ్వరరాజు పాల్గున్నారు.



# జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో ప్రణాళికతో ముందుకు వెళదాం

- జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలి
- పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు మరియు రికవరీ పై దృష్టి పెట్టండి
- రికార్డుల స్వచ్ఛీకరణ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025వ సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ ఛైర్మన్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరి,వ్యవసాయ, పశు సంవర్ధక, సంబంధిత సభ్యులతో జిల్లా సహకార అధికారి కన్వీనర్ సెక్రెటరీగా తొలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళదామని ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు.జిల్లా లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలని తద్వారా అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేయాలన్నారు. పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు రికవరీ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు.జిల్లా లో సహకార సంస్థ మేనేజర్లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని, రైతులకు రుణాల మంజూరులో గల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. వ్యవసాయ భూమికి సంబంధించి రికార్డులు సరిగా లేని పక్షంలో ఋణాలు మంజూరు కావడం లేదని, మండల స్థాయిలో విఆర్ఓ, విఏఓ లు సమన్వయంతో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, అవసరం అయితే జిల్లా స్థాయిలో తహశీల్దార్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న పరిస్థితులలో సైతం ఋణాలు మంజూరులో జాప్యం జరుగుతుందని, బ్యాంక్ వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. పశువుల పంపకంను ప్రోత్సహించడంలో భాగంగా పాడి రైతులకు బ్యాంక్ ఋణాల పొంది పశువులు కొనుగోలు చేసేలా పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు రుణాల మంజూరు పై అవగాహన పెంచేలా విఆర్ఓ లు, విఏఓ లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు. రుణాల మంజూరు రికవరీ లకు సంబంధించి రికార్డుల స్వచ్ఛీకరణ పై సహకార సంస్థ ఇన్స్పెక్టర్లు స్వయంగా దృష్టి పెట్టి పరిశీలించాలన్నారు. ఎస్.సి, ఎస్.టి రైతులకు సంబంధించి ఋణాల మంజూరుకు సంబంధించి నివేదికను సమర్పించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ఉన్న కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు రుణాల మంజూరు విధి విధానాలపై అవగాహన కల్పించడం తోపాటు వీరి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ,పాడి ఆవుల ఋణాలకు సంబంధించి విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్‌లు, పంచాయత్ సెక్రెటరీలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రాథమిక పరపతి సంఘాల పనితీరు వాటి విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని, విద్యార్థులు కూడా సొసైటీలుగా ఏర్పడేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో భాగంగా అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025న ప్రకటించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి సంబంధిత అధికారులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగవర్ధన, డిసిసిబి సీఈఓ శంకర్ బాబు డిపిఓ సుధాకర్ రావు డి ఈ ఓ వరలక్ష్మి వ్యవసాయ పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ డాక్టర్ ప్రభాకర్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పుస్తకం ఆవిష్కరించిన టిటిడి జేఈఓ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో డా. ఆకెళ్ల విభీషణ శర్మ రచించిన శ్రీ కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అనే పుస్తకాన్ని శనివారం టిటిడి జేఈఓ వి. వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టిటిడి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో బ్రహ్మోత్సవాలలోని వాహన సేవల విశిష్టతను వివరించారు. వాహన సేవలు, ఆలయంలో జరిగే వివిధ బ్రహ్మోత్సవ విశేష పూజలను అందులో పొందు పరిచారు. కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పాల్గొన్నారు.



## ఆగమ యుక్తంగా ఆది దేవుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ద్వాజారోహణ కార్యక్రమం ఆగమయొక్తంగా నిర్వహించారు. వృషభ ధ్వజ సంకేతంగా ముక్కంటి ఆలయంలో ధ్వజారోహణ ఘట్టం వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గర్భాలయానికి ఎదురుగా ఉన్న బంగారు ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణ ఘట్టాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. కొడి తాడుతో పాటు వృషభ ధ్వజం ధవళ వస్త్రానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మహిళలు చీరలు మొ క్కు లుగా సమర్పించుకున్నారు. హెూమ గుండంలో బలి ముద్దలు నాణేలు వేశారు. కార్యక్రమం లో ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు, పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహిళలు యువత, వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. శనివారం నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల ఎమ్మెల్యే కార్యాలయం వర్ధ ఉన్న ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. రోడ్లు, మౌలిక సదుపాయాల వినతలనుకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజక వర్గ పరిధి లోని సమస్యలను నగరపాలక అధికారులు, రెవెన్యూ సమస్యలను తాహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అర్జీ పైన క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే కి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికపరం కానివాటిని వేగంగా పూర్తిచేయాలని, ఆర్థికపరమైన వాటిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, శివరాజ్, తహశీల్దార్లు లోకేశ్వరి, జయంతి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేడు జరగే గ్రూప్ 2 ఎగ్జామినేషన్ సెంటర్స్‌ను పరిశీలించిన : ఎస్పీ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ ఇంటర్మీడియట్ కళాశాల, ఎస్.వి ఆర్ట్స్ కళాశాల ఎగ్జామ్స్ సెంటర్స్‌ను తనిఖీ చేయడమైనది.ఎగ్జామినేషన్ సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు ఆదేశించడమైనది. గ్రూప్ 2 ఎగ్జామినేషన్ సంబంధించి పరీక్షా కేంద్రానికి దగ్గరగా ఉన్నటువంటి జిరాక్స్ షాప్స్ నెట్ సెంటర్ ను మూయించాలని సూచించారు. తిరుపతిలో 13 సెంటర్లలో గ్రూప్ 2 ఎగ్జామ్స్ జరుగుతాయని, దానికి సంబంధించి సెక్యూరిటీ పరంగా ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. ఎగ్జామినేషన్ హాజరవుతున్న విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, వాచ్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు ఎవరూ పరీక్షా కేంద్రానికి తీసుకొని రాకూడదని సూచించడం అయినది.ఈ కార్యక్రమంలో బి. హేమంత్ ట్రైనీ ఐపీఎస్., కే రవిమనోహరాచారి అదనపు ఎస్పీ పరిపాలన, శ్రీలత డీఎస్పీ రామయ్య సీఐ యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల పాటి రాజేంద్రప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ సిఆర్ రాజన్, పట్టభద్రులను, ఉపాధ్యా యులను ,అధికారులును అభ్యర్థించారు. కృష్ణ, గుంటూరు జిల్లాలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురజాల నియో జకవర్గంలో అబ్జర్వ్‌గా ఉన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ ఫైనాన్స్, డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిన డాక్టర్ సి.ఆర్.రాజన్ గురుజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్‌రావు తన యుడు యరపతినేని నిఖిల్ చౌదరి, గుంజాల నియోజక వర్గం మాచ వరం మండల కేంద్రంలోని గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి పట్టభద్రులను, ఉపాధ్యాయులు, అధికారులును కలిసి టీడీపీ ప్రకటించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తొలి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ ప్రచారంలో చిత్తూరు జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, చిత్తూరు జిల్లా టీడీపీ కార్య నిర్వా హక కార్యదర్శి జయచంద్ర నాయుడు, చిత్తూరు జిల్లా వాణిజ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి గోపాల్, పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, తెలుగు యువత జిల్లా మాజీ కార్య నిర్వహక కార్యదర్శి యువరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగుతాయి

### – జేసీ శుభం బన్సల్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పలు సామాజిక మాధ్యమాల ద్వారా గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలు వాయిదా అని సర్కులేట్ అవుతున్న వార్తలు అవాస్తవం అని ఏపీపీఎస్సీ నుండి అందిన సమాచారం మేరకు గ్రూప్ -2 పరీక్షలు యథావిధిగా జరుగుతాయని జాయింట్ కలెక్టర్ తెలుపుతూ షెడ్యూల్ ప్రకారం యథావిధిగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు నేడు జరుగుతాయి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఒక ప్రకటనలో తెలిపారు.



## వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర







**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర శనివారం వైభవంగా జరిగింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడ సేవను పురస్కరించుకుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడసేవ నాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఊరేగింపుగా తీసుకెళుతున్నట్టు తెలిపారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా టిటిడి నుండి మూడు లక్ష్మీ హారాలను స్వామి వారికి అందించినట్లు తెలిపారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసులహారం తిరుమల ఆలయ పెష్కార్ రామకృష్ణ తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై శ్రీ కోదండరామాలయం, రామచంద్ర పుష్కరిణి, మహతి ఆడిటోరియం మీదుగా శ్రీనివాస మంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీనివాస మంగాపురంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యుడు జి.భానుప్రకాశ్ రెడ్డి, సివిఎస్వో మణికంఠ చందోలు, డిఎల్వో వరప్రసాద్ రావు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మీ, విజివో సదాలక్ష్మీ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అక్కంపేట మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట ఏపీ మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లో 2025-2026 సంవత్సరానికిగాను ఆరో తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రవేశిం చాలనుకునే విద్యార్థులు ఈనెల 24 తేదీ నుండివారి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా చెల్లించి,ఆయా పత్రాలను మోడల్ స్కూల్లో నేరుగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తులకు చివరి తేదీ మార్చి 31గా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల వారీగా విద్యార్థులు దరఖాస్తు ఫీజులు చెల్లించాలని ఆయన తెలిపారు. ఎస్సి,ఎస్టిలకు రూ. 75, ఓసి,బీసీలు రూ 150 లుగా చెల్లించాలని సూచించారు పూర్తి వివరాలు కావలసిన వారు 8919066398, 9948146677 ఫోన్ నెంబర్ సంప్రదించాలి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య తెలియజేశారు.

## టమోటా రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం

- గిట్టుబాటు ధరకు కొనుగోలు..రైతు బజార్లలో అమ్మకాలు
- రైతుల కష్టాలను తీర్చగలిగిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** టమోటా ధరలు పడిపోయి రైతులు పొలాల్లో వదిలేస్తున్నారని, ఇలాంటి సమయంలో రైతులను ఆదుకోవడనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రభుత్వమే టమోటాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం హర్షించ దగ్గ విషయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ పేర్కొన్నారు.రైతుల కష్టాలను తీర్చగలిగిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కుప్పం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నియోజకవర్గ రైతు నాయకులు తెలిపారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల కష్టాలను దగ్గరినుండి చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షాన




నిలబడుతున్నారని అన్నారు. టమోటా రైతులు తరుచుగా తీవ్ర నష్టాలు చవిచుస్తున్న రైతులకోసం గిట్టుబాటు ధర కల్పించే విధంగా ముందడుగు వేయడం చాలా సంతోషం అని అన్నారు. టమోటా రైతులకు ఒక్కసారి ధరలు లభిస్తే చాలా సార్లు తీవ్ర నష్టాలు పాలవుతుంటారని అలాంటి టమోటా రైతులకోసం మద్దతుదరగా కిలోకి 8 రూపాయలు కల్పిచేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవదంతో టమోటా రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారాని కొనియాడారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతంలో టమోటా రైతులు అధికంగా ఉన్నారు అలాంటి వారికోసం కుప్పంలో మంచి మార్కెట్ సదుపాయం కూడా కల్పించారని అన్నారు. అదేవిధంగా రైతులు వర్షభావంతో ఇబ్బందులు పడకుండా హంద్రీ నీవా కాలువ ద్వారా తొందరలోనే కుప్పం కి నీళ్లిచే విధంగా పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వ్యవసాయంలో పడిన ఇబ్బందులు భవిషత్తులో రైతులు పడకుండా అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. యంత్రికరణ ద్వారా రైతులు ముందుకు వెళ్తున్నారని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా రోడ్ల వెంబడి పారబోసేవారు.. అని అలాంటి పరిస్థితులు రైతులకు రాకుండా కీలక నిర్ణయాలు తీసుకొస్తున్నారని అన్నారు. డ్రిప్ పరికరాలు గత అయిదు సంవత్సరల్లో రైతులకు ఒక్కపైపు కూడా అందించలేదని అయిదు సంవత్సరల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు విభాగం నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ చలపతి, మునుస్వామీ శెట్టి, గోపాల్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్చాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చీపుర పట్టిన సర్పంచ్

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో ఇలుపూరు పంచాయితీ ఇలు వూరు దళిత వాడలో సర్పంచ్, తేరే కిష్టయ్య, కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సర్పంచ్ క్రిష్ణయ్య, గ్రామంలో ఉన్న ప్రజలు స్వచ్చందంగా వచ్చి చీపురులు పట్టి వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు రిక్షా బండ్లు తో చేత్రను సేకరించి డంపింగ్ యార్డులో నిల్వ ఉంచి అందులో పోడి చెత్తను తడి చెత్తను వేరు చేసి రైతులకు అందచేస్తారన్నారు. అంతే కాకుండా తమ ఇంటి ముందు మురికి నీరు నిల్వ ఉంచడం వల్ల దోమలు చేరి అవి మనలను కుట్టడంతో జ్వరాలు రావడం జరుగు తుందని అన్నారు. అదే విధంగా ఇంటి ముందు పేడ దిబ్బలను తిరిగిం చాలని అన్నారు.



### మొదటిపేజీ తరువాయి....

జిల్లాలో ప్రతి నెల 5,60,785 కి పెన్షన్ ల పంపిణీ చేపడుతున్నామని ఏప్రిల్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు రూ.2,285 కోట్లు పంపిణీ చేశామని, బ్యాంక్ లింకేజీ ద్వారా 19,425 మందికి రూ.1,742 కోట్లు, స్త్రీ నిధి ద్వారా 61,569 స్వయం సహాయక సభ్యులకు రూ.390 కోట్లు పంపిణీ చేశామని డి ఆర్ డి ఏ పి డి సభకు వివరించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్మాణాలు చేపట్టిన 1,54,300 గృహాలకు గానూ 90,081 గృహ నిర్మాణాలు పూర్తి చేయడమైనదని, గృహ నిర్మాణాలకు రూ.2051 కోట్లు ఖర్చు చేశామని, 847 లే ఔట్లకు రూ.102 కోట్ల వ్యయం తో నీటి వసతి కల్పించామని గృహ నిర్మాణ శాఖ పి డి వివరించారు. 2024-25 వ విద్యా సంవత్సరానికి గానూ ఉమ్మడి జిల్లాలో 4,738 పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం లో భాగంగా 2,85,900 మంది విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందిస్తున్నామని డి ఈ ఓ తెలిపారు. ఎన్ టి ఆర్ వైద్య సేవ ఆసరా ద్వారా ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు 23524 మందికి రూ.11.93 కోట్లు చెల్లించామని, 1,06,502 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్య ఉన్న 28,785 మందిని గుర్తించి 24,294 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని డి ఎం హెచ్ ఓ సభకు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా రూ.29 కోట్లతో 3312 సి సి రోడ్ ల నిర్మాణ పనులను ప్రారంభించి 2080 పనులు పూర్తి చేశామని, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.18

## రూ.3996 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలకు జడ్పీ స్థాయి సంఘం ఆమోదం

కోట్లతో 23 పనులు మంజూరు చేశామని పంచయతీ రాజ్ ఎస్ ఇ సభకు వివరించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ ద్వారా ఉమ్మడి జిల్లాలో జల్ జీవన మిషన్, యం పి ల్యాడ్స్, జెడ్ పి పనులు మొత్తం 5289 పనులు మంజూరు చేసి రూ.16.60 కోట్లతో 4,213 పనులు పూర్తి చేశామని ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఇ సభకు వివరించారు.

విద్యుత్ శాఖ ద్వారా ఉమ్మడి జిల్లాలో 1,7,792 మంది ఎస్ సి, ఎస్ టి లకు రూ.5.70 కోట్లు సబ్సిడీ కింద విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయ సర్వీసులకు 7 గంటలు నిరంతరాయంగా, రైతుల కోరిక మేరకు రెండు దఫాలుగా పగటి పూట విద్యుత్ ను సరఫరా చేస్తున్నామని ఏ పి ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఇ సభకు వివరించారు. జిల్లాలో రహదారుల పై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టామని, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో రూ.1111 కోట్లతో 10 పనులు ప్రారంభించి 4 పనులు పూర్తి చేయగా 5 పనులు పురోగతి లో ఉన్నాయని ఆర్ అండ్ బి ఇఇ సభకు సభకు వివరించారు.సమీక్షలో భాగంగా అన్ని శాఖలకు చెందిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన అధికారులు తప్పక హాజరు కావాలని వివిధ శాఖలకు సంబంధించి సమీక్షలు జరిగే సమయం లో అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు చెందిన జిల్లా అధికారులు హాజరు కావడం లేదనే విషయాన్ని సభ్యులు సభలో ప్రస్తావించారు. ఈ అంశాల పై సంబంధిత శాఖల అధికారులు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు పిఆర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్, డి ఆర్ డి ఎ పి డి శ్రీదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.









## రహదారి కోసం ఎమ్మెల్యేకు వినతి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతుల పొలాలకు వెళ్లే ప్రభుత్వ రహదారిని కొంతమంది కబ్జా చేశారని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్‌కు గంటవారిపల్లి రైతులు వినతిపత్రం అందజేశారు. శనివారం గంగాధర నెల్లూరు మండలంలో ఆరు మండలాలకు సంబంధిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో గంటా వారి పల్లి గ్రామానికి చెందిన బి విష్ణువర్ధన్ రెడ్డి 506 సర్వే నెంబర్లులో వెళుతున్న ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ రహదారికి విముక్తి కల్పించాలని పలుమార్లు చిత్తూరులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రాలు సమర్పించిన సమస్యను పరిష్కరించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే థామస్ రహదారిని ఏర్పాటు చేపించి రైతులకు న్యాయం చేస్తానని తెలిపారు.

## తిరుమల నగర్ పంచాయతీలో స్వచ్ఛ దివస్



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** మంగళం తిరుమల నగర్ పంచాయతీ నందు శనివారం ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల నగర్ పంచాయతీ నందు పలు ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త నందు చెడిపోయినఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు తొక్కలు, తోటకూర వ్యర్థాలు పదార్థాలు తడి చెత్త బుట్టలో వేయాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లు, పాల కవర్లు, వాటర్ బాటిల్స్, విరిగిపోయిన ప్లాస్టిక్ వస్తువులు, న్యూస్ పేపర్లో తదితర పొడి చెత్త బుట్ట నందు వేయాలన్నారు. అదేవిధంగా ప్రమాదకరమైన ప్లాస్టిక్ సిరంజనులు, పాత బ్యాటరీలు, సెంటు బాటలు, క్రిమిసంహారక మందులు వేరే డబ్బాలో వేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం రేపు కూడా పంచాయతీలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పరిశుద్ధసిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అవిలాల పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం అవిలాల పంచాయతీ నందు శనివారం ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవిలాల పంచాయతీ నందు పలు ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త నందు చెడిపోయినఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు తొక్కలు , తోటకూర వ్యర్థాలు పదార్థాలు తడి చెత్త బుట్టలో వేయాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లు, పాల కవర్లు, వాటర్ బాటిల్స్, విరిగిపోయిన ప్లాస్టిక్ వస్తువులు,న్యూస్ పేపర్లో తదితర పొడి చెత్త బుట్ట నందు వేయాలన్నారు. అదేవిధంగా ప్రమాదకరమైన ప్లాస్టిక్ సిరంజనులు, పాత బ్యాటరీలు, సెంటు బాటలు, క్రిమిసంహారక మందులు వేరే డబ్బాలో వేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం రేపు కూడా పంచాయతీలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సి వెంకటరమణ, కార్యదర్శి శ్రీలేఖ, సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



**కుంట్ర పాకం పంచాయతీలో....**

కుంట్ర పాకం పంచాయతీలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛ ఆంధ్ర సంపద సృష్టిపై స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కుంట్ర పాకం పంచాయతీ నందు శనివారం సంపద సృష్టిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అనంతరం పంచాయతీ పరిధిలో కరపత్రాలు పంచుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, డి ఎల్ పి ఓ సురేష్ నాయుడు, ఈవోపీఆర్డీ వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, నీటి సంఘం అధ్యక్షుడు మునికృష్ణయ్య, కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు మంత్రి పెందుర్తికి ఆహ్వానం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం పర్యవేక్షణలో భాగంగా శనివారం రోజు శ్రీకాళహస్తి విచ్చేసిన మంత్రి పెందుర్తి వెంకటేష్ ని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ దంపతులు తమ ఇంటికి ఆహ్వానించారు. తదనంతరం శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. శివయ్య తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు,డి.ఎస్.పి,నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉమా తంగమేశ్వరాలయంలో గోపూజ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్కంద పుష్కరిణి వద్ద వెలిసిన ఉమా తంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో గోపూజ, గంగ పూజ,హోమం సాయంత్రం హోమము, వేద పరాయణం ప్రసాద వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## అగిస్తీశ్వర స్వామికి ఆలయానికి మంచినీటి ట్యాంకు విరాళం

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ కొత్తకోట పరిధిలోని ఆగిస్తేశ్వర స్వామి కొండపై ఉన్న ఆలయానికి మంచినీటి ట్యాంకును విరాళంగా అందించారు అగ్రహారం కు చెందిన స్థానికం ఆనందచారి అంగుతోటపల్లి కి చెందిన పల్లా వినోద్ రెడ్డిలు స్వామి వారి భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆర్ ఓ ఆర్ నుంచి భారీ ట్యాంకును అమర్చారు. రానున్న శివరాత్రికి దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం తమ వంతు సాయం అందించినట్లు దాతలు తెలిపారు.



## ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు : కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని,పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చునని దివ్యాంగ క్రీడాకారులు నిరూపించారంటూ వారిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశం మందిరం నందు 2025 ఫిబ్రవరి 2 నుండి ఆరో తేదీ వరకు గుంటూరు మంగళగిరిలో జరిగిన పారా స్పోర్ట్స్ స్టేట్ లెవెల్ అసోసియేషన్ విభిన్న ప్రతిభావంతులు వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన దివ్యాంగ క్రీడాకారులకు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ క్రీడాకారులు ఎంతో పట్టుదల,కృషితో ప్రతిభ ను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని జాతీయస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించాలని సూచించారు.దివ్యాంగ క్రీడాకారుల అభ్యర్థన మేరకు రూ.25 వేల విలువ చేసే స్పోర్ట్స్ మెటీరియల్ ను, వీల్ చైర్ ను కూడా అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి బాలాజీ, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ బాబు, కోకో అసోసియేషన్ ప్రెసిడెంట్ శరత్ సంబంధిత అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక రాములవారి గుడి వీధి నందుగల జైన్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 గం. నుండి 11 గం. వరకు తిరుపతి లోని అరవింద్ ఐ హాస్పిటల్ వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ కు సిఫార్సు చేసిన బాధితుల అన్ని ఖర్చులను తామే భరిస్తామని సూచించారు. కంటి పరీక్షకు మాస్క్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తో రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి చెందాలి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ని 19 పంచాయితీలలో ప్రతి గ్రామం పార్టీలకు అతీతంగా అభివృద్ధి చెందాలని మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ అదికారులు పంచాయతి సర్పంచ్ లకు సహకరించి గ్రామాల్లో త్రాగు నీరు. విద్యుత్. రోడ్లు.లాంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సర్పంచ్ పంచాయితీకి ప్రదమ పౌరుడు అన్న సంగతి కార్యదర్శులు గుర్తుంచు కుని పంచాయితీల అభివృద్ధి కి సహకరించాలని అన్నారు. పార్టీలు ప్రదానం కాదని ప్రజా క్షేమమే లక్ష్యంగా పని చేయలన్నారు. ఇందులో భాగంగా సర్పంచ్ లు పంచాయితీ లో ఉన్న సమస్యల ను యం.పి. పి. దృష్టికి తీసుకు పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు. సర్పంచ్ లు. ఎంపీటీసీలు సాల్గొన్నారు.

## కృష్ణమ్మకు రాజేష్ నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ గుర్రంవారి కండ్రిగ గ్రామానికి చెందిన కృష్ణమ్మ శనివారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఆ గ్రామానికి చేరుకుని కృష్ణమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. రాజేష్ వెంట వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంకాలం పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ అమర్నాథరెడ్డిని వాల్మీకులను ఎస్టీలగా పునరుద్ధరించాలని న్యాయవాది ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. మన రాష్ట్రంలో వాల్మీకి బోయ సామాజిక వర్గం వారు ఎస్టి రిజర్వేషన్ను పునరుద్ధరించాలన్నారు. 19 56 సంవత్సరం నుండి వివిధ మార్గాలలో పోరాటాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఏజెన్సీ జిల్లాలలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ మిగిలిన మైదాన ప్రాంత జిల్లాలలో బీసీ (ఏ)లుగా గుర్తిస్తున్నారు. సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా ఉద్యోగపరంగా వాల్మీకులను వెనుకబడి ఉన్నారు. వాల్మీకులు ఉత్తర భారత దేశంలో ఎస్సీలుగాను కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలు గాను గుర్తించి విభజించి పాలిస్తున్నరన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సత్యపాల్ కమిటీ ఏర్పాటు చేసి సదరు నివేదిక ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వాల్మీకులను ఎస్టి జాబితాలో పునరుద్ధరించుటకు కృషి చేసి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శంకరప్ప, నాగరాజు,సుబ్రహ్మణ్యం, గంగప్ప చలపతి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా ఇంటింటికి చెత్త సేకరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం మండలంలో శనివారం మండల పంచాయతీరాజ్ విస్తరణ అధికారి పురుషోత్తం ఆధ్వర్యంలో చురుగ్గా జరిగింది. శనివారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ కమిషనర్, కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు విస్తృతంగా చేపట్టినట్లు ఈవోపీఆర్డీ తెలిపారు. మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపలం, సంతబైలు, మొండి వెంగనపల్లి పంచాయతీల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మధు, వెంకటేష్, రమేష్, బాలకృష్ణ, సంక్షేమ, విద్యా సహాయకులు సుదర్శన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి దృష్టికి గ్రామపంచాయతీ సమస్యలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి తెలిపారు. పెనుమూరు గ్రామ పంచాయతీ సమస్య పై పంపిన విజ్ఞప్తి మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. దీనితో జిల్లా పంచాయతీ అధికారి తగిన చర్యలు తీసుకుని 15 రోజుల్లో పెనుమూరు వారపు సంత, బస్టాండు ప్రైవేటు వాహనాల వేలం నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతి వచ్చిన 15 రోజుల్లో పంచాయతీ బస్టాండు కాంప్లెక్స్ లోని 24 గదులను వేలం వేయడానికి నిర్ణయించారన్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణం మాస్టర్ ప్లాన్ ప్రకారం జరిగేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు. పన్నుల వసూళ్లలో కూడ పారదర్శకంగా వ్యవహరిస్తారని అన్నారు. పెనుమూరు పంచాయతీలో చార్వకాని పల్లె పంచాయతీ విలీనం విషయం కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు ప్రకారం జరుగుతుమన్నారు. తమ గ్రామ పంచాయితీ సమస్యల విషయంలో తక్షణం స్పందించిన పవన్ కళ్యాణ్ కు టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలతో వైపర్ కళాశాల అవగాహన ఒప్పందం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఫార్మసీ విద్య బోధనలో సమిష్టిగా కలసి పనిచేసేందుకు మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల తో నర్సాపూర్ విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిస్టోర్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. శనివారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విష్ణు ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ అల్లూరి రమేష్ సెవెన్ హిల్స్ కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. రెండు కళాశాలల విద్యార్థులు నాణ్యత గల విద్యను పొంది, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు పరిశోధనలో ఉమ్మడి కార్యాచరణకు ఫార్మసీ రంగంలో ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు నిరంజన్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రసన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సెప్టిక్ ట్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**– మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నాయుడుపేట మున్సిపాలిటీకి మంజూరు చేసిన సెప్టిక్ ట్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక ట్రిప్పుకు రెండువేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. అవసరమైన వారు 9963553043 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తులసినాయనపల్లి వద్ద ఉన్న ఏపీ ఆదర్శ పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు,లేదా పూర్తి చేసిన విద్యార్థులు ఈనెల 24వ తేదీ నుండి మార్చి 31వ తేదీ లోపల ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు ఓసి,బిసి కులాలవారు 150 రూపాయలు,ఎస్సీ,ఎస్టీ కులాలవారు 75 రూపాయలు దరఖాస్తు ఫీజు చెల్లించాలన్నారు. అలాగే ఓసి, బిసి కులాల వారు 1-09-2013 - 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి, ఎస్సీ ఎస్టీ కులాలవారు 1-09-2011-31-08-2015 జన్మించి ఉండాలని ప్రిన్సిపాల్ లత తెలియజేశారు.

## రేపు బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ లోన్ లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 24వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని శనివారం ఎంపీడీ ఓ లీలా మాధురి తెలిపారు.

## జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన సిడిపిఓ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ సెంటర్‌ను సెకండ్ స్పెల్ జ్ఞానజ్యోతి అంగన్వాడి ట్రైనింగ్ 4వ రోజు బాలికల చైల్డ్ డెవలప్మెంట్ అధికారిని సిడిపిఓఇంద్రాణి, పలమనేరులోని స్థానిక గవర్నమెంట్ పాఠశాలలో జరుగుతున్న అంగన్వాడి ట్రైనింగ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. అంగన్వాడీ టీచర్లకు అందరికీ పిల్లల అక్షరాభ్యాసం బలోపేతం చేయడానికి పిల్లలకు ఆటలు పాటలు ద్వారా అభ్యాసనను చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పి.లీలారాణి, బాల సుందరం,గవర్నమెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్, రిసోర్స్ పర్సన్స్‌లు నాగరాజు, త్రిలోక్ చందు,అంగన్వాడి సూపర్వైజర్లు మాధవి లత, ద్రాక్షాయిణి,నగ్మా సిఆర్ఎం లుతదితరులు పాల్గొన్నారు.




## వి.కోట సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

**- ఇరిగేషన్ అధికారి నిర్లక్ష్యంపై మండిపడిన సర్పంచులు,యం.పి.టి.సిలు**

**- బాలికల పాఠశాల పిఈటి పైన చర్యలు తీసుకోవాలి**




**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ యువరాజు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందు ఉండాలి.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం ప్రజాప్రతినిధులకు చేరవేయడం లేదు ప్రజా ప్రతినిధులు తెలియజేసే సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి. ప్రజాప్రతినిధుల హక్కులను హరిస్తున్నారు. మండలంలోని యం.పి.టి.సిలు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు తెలియచేసే సమస్యలపైన మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా స్పందించి ప్రత్యేకంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, సమస్యల పరిష్కార వివరాలను సంబంధిత ప్రజా ప్రజలకు వెంటనే తెలియజేయాలని, సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు విశిష్ట సంఖ్య నమోదు విషయమై వ్యవసాయ శాఖ అధికారి తీరుపై ఆగ్రహం చెరువులు, కాలువలు ఆక్రమణకు గురైన పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారి గ్రామపంచాయతీకి సంబంధం అంటూ చేతులు దులుపుకోవడంపై సభ్యుల మండిపాటు, మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులు మంజూరైన బోర్లు తవ్వకంలో అధికారులు తాత్సారాన్ని ఎండగట్టారు. వైకాపా లక్ష్యంగా ఏళ్ల తరబడి వారి స్వాధీనంలో వున్న...ఇదివరకే తవ్విన బోరుబావుల పక్కనే బోర్లు తవ్వాలని కూటమి నేతలు పట్టుబడటం కక్ష సాధింపు చర్యే, సర్పంచులు, ఎంపీటీసీలు కాదని కూటమినేతలకు పనులు అప్పజెప్పడం తగదన్నారు. ఉద్యాన శాఖ మామిడి రైతులకు రాయతీ కింద కవర్లు అందజేస్తే సరిపోదు..సస్య రక్షణ ఉత్పాదకాలు సరఫరా చెయ్యాలని నిలదీత. పెద్ద భరణి పల్లి గ్రామ పంచాయతీ ఆదినేపల్లి గ్రామంలో బోరు మంజూరైన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎందుకు బోరు వేపించలేదని సర్పంచ్ సీనప్ప నిలదీశారు. వి.కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలిక చేతిలో పిఈటి ఉపాధ్యాయురాలు కర్పూరం అంటించడంపై తీసుకున్న చర్యలపై విద్యాశాఖ అధికారిని నిలదీసిన సభ్యులు. అన్ని శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులను సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందగా తెలిపారు. కార్యక్రమంలో వైస్.పి.పి లక్ష్మణ్ రెడ్డి,వైస్ యం.పిపి డాక్టర్ తమిమ్ ఖాన్, అన్ని శాఖల అధికారులు, ఎంపీడీఓ ఈశ్వర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మరియు పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా. ఎ .మహేష్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టామని, రక్తదానం అనేది ఒక ప్రాణాన్ని నిలబెడుతుందని అటువంటి కార్యక్రమాన్ని తాము చేయడం ఎంతో సంతోషంగా ఉందని అందుకు సహకరించిన రక్త దాతలకు ఆసుపత్రి సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజు, స్థానిక బి ఆర్ డి ఆసుపత్రి వ్యవస్థాపకులు డా. సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం అనేది ఎంతో గొప్పదని, ప్రస్తుత కాలంలో కూడా రక్తదానంపై మూఢనమ్మకాలు పెంచుకొని చాలామంది రక్తదానం చేయడానికి భయపడుతున్నారని కానీ రక్తదానం చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటామని అదేవిధంగా మునుపటికన్నా చురుగ్గా మన చేసుకోగలుగుతామని కాబట్టి ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా వారు యువతకు తెలిపారు. ముఖ్యంగా 30 మంది




రక్తదానం చేసిన రక్త దాతలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లను అందించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెంటెంట్ డా. విజయాకుమారి మాట్లాడుతూ తమ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినటువంటి లయన్స్ క్లబ్ వారికి అదేవిధంగా రక్తదాతలకు ఆమె అభినందనలు తెలిపారు. యువత ఈ విధంగా స్వచ్ఛంద కార్యక్రమాలకు రావడం వలన యువతలో సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.హరిప్రియ, లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, రవీంద్రనాథ్, సెంథిల్, లెనిన్, కృష్ణమూర్తి, హరి, పిఈఎస్ ఆసుపత్రి సిబ్బంది, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన చేపల చెరువు వేలం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పునబాక గ్రామ పంచాయతీ పరిధిలోని 250 ఎకరాల విస్తీర్ణం లోని చెరువులో ఒక సంవత్సరాలపాటు చేపలు వేసి పెంచి పట్టు కోవడానికి శనివారం గ్రామ సచివాలయంలో వేలం నిర్వహించారు. మొత్తం ముగ్గురు పాటలో పాల్గొనగా గ్రామానికి చెందిన తాళ్ల యుగంధర్ గౌడ్ 83000 వేల రూపాయలకు పాట దక్కించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈవోపీఆర్డీ విజయలక్ష్మి మాట్లాడుతూ..గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సి. హెచ్ మధు మోహన్ దాస్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పూదూరు గ్రామానికి చెందిన షైక్ ఖలీల్ బాషా (36) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం లారీని రేణిగుంటలో విడిచి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో నాయుడుపేట పట్టణం అనుకోని దొడ్లవారిమిట్ట వద్ద దిగేసాడు. దిగిన వెంటనే నాయుడుపేట పట్టణం కాదు అనుకోని రోడ్డుపై నడుచుకుంటూ ముందుకు వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనగా ఖలీల్ బాషా అక్కడిక్కడికే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## దామోదరం నాయుడు కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన దామోదర్ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేసినట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెనుమూరు మండలం జట్టిగుండ్లపల్లి గ్రామానికి చెందిన కే.దామోదర నాయుడు ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని, బాధితుడి భార్య కే.కరుణ కుమారి ఈ నెల 17వ తేదీన జిల్లా సచివాలయం లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని వినతిని సమర్పించారని, బాధితుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేలా రూ. 2 లక్షల చెక్కును ప్రభుత్వం తరఫున అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజనాల బండ పై సత్య ప్రమాణాల జోరు

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై శనివారం సత్య ప్రమాణాల జోరుచు కొనసాగింది. సోమల మండలం నంజంపేట చౌడేపల్లి, మదనపల్లి, కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తదితర ప్రాంతాల నుంచి సొత్తు పోగొట్టుకున్న వారు అనుమానితులు తరలివచ్చి సత్య ప్రమాణాలు చేశారు. మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసన్న ఆంజనేయస్వామికి విశేషాలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. టిటిడి ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్, టిటిడి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ కమిటీ నియామకం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ కమిటీలలో పదవులు పొందిన నాయకులకు నియామక పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మానంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ కావడానికి, పార్టీ పటిష్టతకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా పదవులు పొందిన కరీముల్లా జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జె సురేంద్ర రెడ్డి శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు రహంతుల్లా. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫక్రుద్దీన్. నియోజకవర్గ సెల్ అధ్యక్షులు వై నవీన్‌కుమార్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు డి నరసింహులు రేణిగుంట మండల ఉపాధ్యక్షులు పి గుణ శేఖర్ రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి బి బాబు రేణిగుంట మండల కార్యదర్శి బాబు. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు జుంలేషా శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ యువ జన అధ్యక్షులు, మహమ్మద్ ఉమర్. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు. పఠాన్ అల్తాఫ్. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సలీం. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సహమీర్. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ యువత సంయుక్త కార్యదర్శి కరీముల్లా. శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి) ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కళిందర్, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్, ముని రాజా, చందు, అజిత్, నాగరాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణమూర్తి జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి బలిజ నాయకుడు పోల స్వామి స్వర్ణమూర్తి జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నాం వాసు నాయుడు, బాలిశెట్టి శేఖర్, ముని కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కె ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 49 వ వార్షికోత్సవం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ స్వరూప అధ్యర్యంలో ఘనంగా 49 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశాలలో నిర్వహించిన పరీక్షల ప్రశ్నలను జాగ్రత్త గా చదువుకోవడం ద్వారా ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. ఉన్నత ఫలితాలు సాధించే విదంగా విద్యార్థులకు సూచ నలు చేచినట్లు ఆమె పేర్కొన్నారు. డాక్టర్ కమలాకర రెడ్డి మాట్లాడుతూ విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు.జ్ఞానం ద్వారానే మానవునికి విలువ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉపన్యాసకులు రాజేష్ కుమార్ సుబ్బారావు మాధవ నాయుడు రాజేష్ ప్రకాష్ తదితరులు ప్రసంగిచ్చారు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానము చేచారు. అనంతరము సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ గోవిందస్వామి కృష్ణకిషోర్ లక్ష్మి రామకృష్ణ రామమూర్తి లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మ్యాజిక్ దినోత్సవం.. మాయకు మరో రూపం ఇంద్రజాలం

**- మూఢనమ్మకాలు నుండి మ్యాజిక్ ద్వారా ప్రజల్ని చైతన్య పరుస్తున్న ఎమ్మెస్ రెడ్డి**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 23 పి.సి.సర్కార్ సీనియర్ జన్మదిన సందర్భంగా ఆరోజును మెజీషియన్లు అందరూ కలిసి ప్రపంచ మ్యాజిక్ దినోత్సవంగా ప్రకటించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముసురుకున్న మూఢనమ్మకాలను భరతం పట్టే విధంగా మారుమూల గ్రామాల్లో సైతం మెజీషియన్స్ ప్రదర్శనలివ్వడం ఆధునిక విజ్ఞాన ప్రపంచ ప్రారంభానికి శుభసూచకమని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం పట్టణాలకు మహానగరాలకు పరిమితమైన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రస్తుతం గ్రామాల్లో సైతం ప్రదర్శనలివ్వడంతో సత్ఫలితాలను ఇస్తుంది.. ఏవో నాలుగు మాటలు ఉచ్చరించి చేతిలో విబూధిని తెప్పించి దైవసంభూతులుగా తమకు తామే ప్రకటించుకొని అమాయక ప్రజలను మోసం చేస్తున్న దొంగస్వాములను ఇంద్రజాలికుల ప్రదర్శనలు విరుగుడు మంత్రాలువుతున్నాయి. దొంగస్వాములు ప్రదర్శించే మంత్రాలన్నీ కేవలం జిమ్మిక్కులు, ట్రిక్కులు మాత్రమేనని విప్పి చెప్పే వీరి మాటలను –తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన మెజీషియన్ ఎంఎస్. రెడ్డి తమ మ్యాజిక్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యేటట్లు చేస్తున్నారు.

# మందకృష్ణ మాదిగకు శివయ్య ఆహ్వాన పత్రిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడులు మంద కృష్ణ మాదిగని శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ నేత పి వెంకటమణి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాల్లో మార్పు లేదు



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో..నాటినుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి.కానీ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల జీవితాలు ఏ మాత్రం మారలేదని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) జిల్లా అధ్యక్షుడు లేబూరి రత్నకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1922లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.అయితే ఆ విధానం నేటికీ అమలు కాకపోవడం బాధాకరమన్నారు.కాంట్రాక్ట్ విధానం తీసుకొచ్చిందే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్నారు.ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కూటమి ప్రభుత్వమే ఉంది.ఉత్తమ పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుకు దేశవ్యాప్తంగా పేరు, ప్రఖ్యాతలు ఉన్నాయి కాబట్టి,ఆ మాటలు నిజం కావాలంటే..తక్షణం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.రాష్ట్రమైనా,దేశమైనా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే దానికి మూల కారణం కార్మికులే. అలాంటి కార్మికులను పక్కనపెట్టి,కార్పొరేట్ సంస్థలను నెత్తికెక్కించుకోవడం మంచిది కాదన్నారు.రాష్ట్రంలో అన్ని శాఖలలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని,సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, వీరికి మధ్యవర్తి ద్వారా కాకుండా, నేరుగా వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలని,అలాగే వీరిని ఆప్కాస్‌లో కలపాలని డిమాండ్ చేశారు.కార్మికుల డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఐఎన్టీయూసీ కార్మిక సంఘం నుంచి ఉద్య మాలు చేయడానికి కూడా తాము వెనుకాడమని ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరించారు. సమావేశంలో ఐ ఎన్ టి యు సి చీఫ్ వైస్ ప్రెసిడెంట్ షఫీ ఉల్లా,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.మురళీధర్, మహిళా అధ్యక్షురాలు అనూష,పీలేరు ఆటో యూనియన్ అధ్యక్షుడు బోరేషావల్లి, కమిటీ సభ్యులు, కోశాధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలోని అంగన్వాడి వర్కర్స్ కోసం 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ పూర్వ ప్రాథమిక విద్య ను బలోపేతం దిశగా రెండవ దశలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం. మండలంలోని ఐసిడిఎస్ పరిధిలో పనిచేస్తున్నటువంటి 68 అంగన్వాడి కేంద్రాల వర్కర్స్‌కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విజయకుమార్ అంగన్వాడి కేంద్రం అన్నది ప్రతి పిల్లవాని భవిష్యత్తుకు పునాది వేసే తొలి మెట్టు అని, ప్రతి పిల్లవాని స్థాయి పట్ల అవగాహనతో వివిధ రకాల కృత్యాల ద్వారా పిల్లల భావోద్వేగాలను గుర్తించడం ,కథలతో తెలుగు మరియు ఆంగ్ల పదాలను పరిచయం చేయాలని తెలిపారు. పిల్లల యొక్క శారీరక అభివృద్ధితోపాటు, మానసిక అభ్యసనపరమైన అంశాలను పెంపొందించే విధంగా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సమాజంలో మంచి చెడుల ప్రవర్తన నియమాలను బోధించాలని తెలిపారు. మనోజ్ కుమార్ ప్రతి అంగనవాడి కేంద్రంలోని పిల్లలకు ఐదేళ్లు పాటు మంచి విద్యాబుద్ధులను ,మరియు వారికి ఆసక్తిగల అంశాల పట్ల ప్రత్యేకంగా ప్రోత్సహిస్తూ విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు. సాంఘిక పరమైన అంశాలతో ముడి పెడుతూ పిల్లల అభ్యసనకు సులభతరంగా ఉండే విధంగా కృషి చేయాలన్నారు. పిల్లల మేధోపరమైన అంశాలను తెలుపుతూ వారి పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సరళమైన భాషా విధానంలో పదజాలాన్ని ఉపయోగిస్తూ వారి అభ్యసనకు దోహదకారిగా ఉండాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ నరేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నందు పిల్లల యొక్క వ్యక్తిత్వాన్ని, వారు చూపే ఆసక్తిని గమనిస్తూ ఎప్పటికప్పుడు పిల్లలకు విద్యను అందించాలని అనేక మెలకువలను తెలిపారు. మేధో అభివృద్ధికి అనేక అంశాలను పరిగణలోకితీసుకొని అభ్యసనకు అవసరమైనటువంటి వివిధ అంశాలను గురించి తెలిపారు. రఘురామ కృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు తెలుగు ఆంగ్లంలోపదాలు పరిచయం, గుర్తించడం , సులభమైన పదాలను ఉపయోగించడం , వివిధ రకాలైన అలంకరణ తో కూడిన చార్టులలో వివిధ రకాల పద్ధతులను తెలిపారు. ఆటలు మరియు పాటలతో పదేపదే తెలపడం ద్వారా వారి మానసిక దోహదం చేస్తూ, అభ్యసనకు కృషి చేయాలని తెలిపారు. గురవయ్య మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లలు చాలా చురుకుదనంతో ఉంటారని, వారికి తగిన విధంగా గణితంలో అంకెలను పరిచయం చేస్తూ మరియు గుర్తిస్తూ వివిధ ఆట పద్ధతులను అనుసరిస్తూ పిల్లలకు తెలిపినచో త్వరగా నేర్చుకోగలుగుతారని తెలిపారు. సంఖ్యలతో గారడి సంఖ్యలతో వివిధ ఆటలు మోసలకు చురుకైన పద్ధతులను ఉపయోగించడం వలన పిల్లలు త్వరితగతంగా అంకెలను గుర్తించడం రాయడం చదవడం నేర్చుకోగలుగుతారని తెలిపారు. డైట్ అధ్యాపకురాలు అనిత మాట్లాడుతూ పిల్లల శారీరక అభివృద్ధితోపాటు మానసిక అభివృద్ధిని పెంపొందించే విధంగా ప్రతి ఒక్క అంగన్వాడి వర్కర్స్ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా పిల్లలకు ప్రభుత్వం అందించే సదుపాయాలన్నీ పిల్లలకు అందే విధంగా చూడాలని అలాగే విద్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడి కేంద్రం లోని పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కుప్పం డిగ్రీ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో 15వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీ మరియు సౌత్ జోన్ పరిధిలో కేడీసీ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించడం చాలా ప్రశంసనీయమని విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్, సిబ్బందీని అభినందించారు. కళాశాల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం ఈ వార్షికోత్సవ వేడుకలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన సినీ మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ దేవ్ తన ఆటపాటలతో అందరినీ అలరింపచేశారు. చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజు, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ సునీల్ రాజులు అనుదీప్ దేవ్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ తన స్వాగతం ఉపన్యాసంతో ఈ 15 సంవత్సరాలలో అంచలంచలుగా ఎదిగిన విధానాన్ని వివరిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను కేడిసి అందిస్తుంది అన్నారు.కుప్పం నియోజకవర్గంలో న్యాక్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాల బి.సి.ఎన్ విద్యాసంస్థలు ఉన్నాయని, విద్యా విధానంలో ప్రతి ఒక్క అవకాశాన్ని తమ విద్యార్థులకు అందించడంలో యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుం దని తెలియజేశారు. ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్దులు పాల్గొన్నారు.







## ఎం. ప్రభాకర్‌కు సేవా రత్నం అవార్డు ప్రదానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారికి కర్ణాటక రాష్ట్రంలోని హొసూర్ ఫార్చ్యుర్ హొటల్ నందు శనివారం 10 గంటల 30 నిమిషాలకు ఏషియన్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీ షణ్ముగం చేతుల మీదుగా కుప్పం పట్టణానికి చెందిన ఎం ప్రభాకర్ కు డాక్టరేటను ప్రధానం చేయడం జరిగింది. ఎం ప్రభాకర్ ఆంధ్ర,కర్ణాటక, ప్రాంతాలలో ఉన్న 100 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం చేయడం, ఆర్మీలో పనిచేసిన వారిని ఘనంగా సన్మానించడం, 85 మంది రిటైర్డ్ టీచర్ల ను సన్మానం చేయడం జరిగింది, ప్రతి సంవత్సరం లాగానే 60 మంది బ్రాహ్మణులకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగాలు వస్త్రధారణలు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. విక్టరీ పాఠశాల చదువుకుంటున్న వికలాంగులకు 16 సంవత్సరాలుగా డిసెంబర్ 25వ తేదీ వారికి కావలసిన నిత్యవసర వస్తువులు బట్టలు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడాన్ని గుర్తించిన ఏషియన్ ఇంటర్నేషనల్ కలిచర్ల అకాడమీ న్యూఢిల్లీ వారు కుప్పం, ములభాగల్, ప్రాంతాలకు చెందిన ఎం ప్రభాకర్ సేవారత్నం హొసూరు లోని పాచర్ హొటల్ ను పిలిపించే సేవారత్నం డాక్టర్ రేటును అవార్డు ఆయనకు అందించడం జరిగింది. ఈ అవార్డు ఆయనకు రావడం పట్ల ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు బలిజ కులస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

తిరుమల మేజర్ న్యూస్,

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి యనమల రామకృష్ణ



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి మాజీ మంత్రి యనమల రామకృష్ణ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ%"%.స్వామివారిని దర్శించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. నిధుల కొరత వల్ల రాష్ట్రం కష్టాల్లో ఉందని శ్రీవారి ఆశీస్సులతో తో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... టాక్స్ విషయంలో ప్రజల పై భారం మోపమ్మన్నారు.నూతనంగా ఏర్పడ్డ పాలకమండలి., టీటీడీ అధికారులు ప్రభుత్వ సాయంతో టీటీడీ లో మార్పులు చేయాలన్నారు. ఖర్చులు తగ్గించుకుంటే భారం తగ్గుతుంది ఈవిధంగా టీటీడీ అధికారులు మార్పు చెయ్యాలని తెలిపారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**నాయుడుపేట మేజర్ న్యూస్:** సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ద్విచక్ర వాహదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రమాదాల నుండి కాపాడుకోవాలని నాయుడుపేట టౌన్ సీఐ బాబి అన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని మల్లం కూడలి వద్ద హెల్మెట్ లేకుండా



వాహనం నడుపుతున్న వాహనదారులకు , సరియైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.మద్యం సేవించి నడుపుతున్న వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులు అతారని హెచ్చరించారు. ప్రస్తుతం నూతన చట్టాలు భారీగా జరిమానాలు ఉంటున్నాయని చెప్పారు. బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలని ఆకాంక్షించారు.చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.వాహ నదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనా నికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై విద్యా ర్థులు అవగాహన పెంచుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.

## ఏపీ పీజీసెట్ రద్దు చేసి.. యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

**-విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న పీజీ కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేసి, యూనివర్సిటీలే ప్రవేశ పరీక్షను నిర్వహించేలా అవకాశం కల్పించాలని ఎస్వియు విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాలైన ఎస్ఎస్ఐ,ఏఐఎస్ఎఫ్,ఐస,ఎన్ఎస్ యు ఐ, పి డి ఎస్ యు,జివిఎస్, నల్సా,బీసీ ఎస్ యు,ఓబీసీఎస్య, జేబిఎస్ఎఫ్ సంఘాల నాయకులు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చైర్మన్ హేమచంద్రరెడ్డి, కార్యదర్శి నజీర్ అహమ్మద్ లు చేసిన దారుణమైన విధానాలు,రాష్ట్రస్థాయి పేజీ పరీక్ష వలన ప్రవేశాలు పూర్తిస్థాయిలో తగ్గిపోయాయని ఆక్రోశించారు.2021 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీలలో పూర్తి స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయిలో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సంబంధిత నోటిఫికేషన్ గురించి పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఎంతోమంది ఉన్నత విద్యకు దూరం కావడం జరిగిందని వాపోయారు.ముఖ్యంగా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్యను తగ్గించి ఆదాయం చేకూర్చేందుకు చైర్మన్ హేమచంద్ర రెడ్డి కుటిలనీతిని ప్రయోగించి అసంబద్ధంగా,అక్రమంగా, సమయం కాని సమయంలో నోటిఫికేషన్ విడుదల చేస్తూ అడ్మిషన్లలో కూడా నిర్లక్ష్యం వహించారని వాపోయారు. ఉన్నతవిద్యలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వర్సిటీలలో చదివే ఎస్టీ,ఎస్సీ,బిసి, మైనార్టీ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన మిగిలించుకొని ఇతర పథకాలకు డబ్బులు మళ్లించారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించకుండా,ఆయా సంబంధిత వర్సిటీలకే పీజీ ప్రవేశ పరీక్షలు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రతిపక్షంలో వున్నప్పుడు ఈ కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట మార్చాడని,యూనివర్సిటీలు స్వయంగా ప్రవేశ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థుల చేరిక పెరుగుతుందని,వర్సిటీకి ఆదాయం కూడా వస్తుందని దానితో పాటుగా పీహెచ్డీ పూర్తి చేసుకున్న వారికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలియ చేసారు.సోమవారం నుంచి దశలవారి కార్యక్రమాలకి పిలుపునివ్వడం జరిగింది.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష రద్దు చేయకపోతే యూనివర్సిటీల బందుకు కూడా పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమావేశంలో ఎస్వియు విద్యార్థి సంఘం నాయకులు బండి చలపతి, అక్బర్, చిన్న, జన్నే మల్లికార్జున, ఆశ, తిరుమలేష్, సుందర్, ఉత్తరాది విజయ్, వినోద్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**పలమనేరు, మేజర్ న్యూస్:** 2024 సాధారణ ఎన్నికల అనంతరం కక్షపూరితంగా పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడపై అక్రమంగా కేసు నమోదు పై పోలీసుకు సంబంధించి షరుత్తులతో కూడిన బెయిల్ మంజూరైన విషయం విదితమే అందులో భాగంగా శనివారం పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంకు చేరుకున్న వెంకటేగౌడకు పలమనేరు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోలీస్ స్టేషన్ దగ్గర కలుసుకోవడం జరిగింది.రాష్ట్రంలో రాతియుగం నాటి పాలన సాగుతోంది.కోర్టులు చట్టాలు అంటే కూటమి ప్రభుత్వానికి లెక్కలేదు.కొందరు ప్రభుత్వాధికారులు చట్ట వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మానవ హక్కులను కాలరాస్తున్నారు.అరెస్టులతో వైఎస్సార్‌సీపీ నాయకులని కార్యకర్తలను భయపెట్టలేరన్నారు . పాలకులు చట్టబద్ధంగా వ్యవహరిస్తే మంచిది.అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష వైయస్సార్సీపీ నాయకుల మీద కూటమి ప్రభుత్వం దాడులు చేస్తోంది. ఇప్పుడు చంద్రబాబు అనుసరించిన విధానాలతోనే రాబోయే రోజుల్లో ఆయనకు ప్రజలు గుణపాఠాము చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసేదాకా పోరాడుతూనే ఉంటాం నిలదీస్తూనే ఉంటామని మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజ్జు, షరీఫ్, బాబా, ప్రహల్లాద, శ్యామ్, రెడ్డప్ప రెడ్డి, ఎర్రబెల్లి శ్రీనివాసులు, నవీన్, బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో పత్రికా స్వేచ్ఛ లేదు.. జర్నలిస్టులపై ఆంక్షలు ఎక్కువగా వుంది

**-మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్**

**కుప్పం, మేజర్ న్యూస్:** చైనా, రష్యాలో మాదిరిగా, కుప్పంలో అక్షరంపై ఆంక్షల విధించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్ తెలిపారు. శనివారం ఆయన కుప్పం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి తెలిసి జరుగుతున్నదో, లేక తెలియక జరుగుతున్నదో నాకైతే తెలీదు కానీ జర్నలిస్టుల పై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు.పాత్రికేయులకు బెయిల్ ఇచ్చేందుకు ఎవరూ ముందుకురాలేకపోవడం ఆశ్చర్యం అన్నారు. ఒక లేడీ న్యాయవాది ముందుకొచ్చి బెయిల్ ఇప్పించడం పై ఆమెను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. 24 గంటల్లో పోలీసులు, కుప్పం పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..! గతంలో రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా మీడియాలో కథనాలు వచ్చాయని, ఆయన చిరునవ్వు నవ్వి స్వాగతించినట్టు తెలిపారు. అలాగే పీవీ నరసింహారావు పై ఒక ఆంగ్ల పత్రికలో ప్రతి రోజూ కథనాలు రాసేవారని, లోపల అయన బాధపడ్డా భయడపడేవారు కాదన్నారు. మనగురించి రాయకుంటే, ఇంకెవరి గురించి రాస్తారులే!? అని ఊరుకునే వారాని తెలిపారు.కుప్పంలో గంజాయి బాగా అమ్ముతున్నారని ప్రజలందరూ పుంకాలు పుంకాలుగా చెప్పుకుంటున్నారని అన్నారు.పోలీసులు గంజాయి అమ్మే వారి పై




కేసులు పెట్టాలని, అంతేకాని జర్నలిస్టులపై కాదాన్నారు. రేషన్ బియ్యం కుప్పం నుంచి కర్నాటకకు, కర్ణాటక నుండి కుప్పానికి అక్రమ రవాణా అవుతోందంటా, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆపాలని డిమాండ్ చేశారు. కుప్పంలో చెరువులు కబ్జా అవుతున్నాయని, వీటిపై రెవిన్యూ, పోలీసులు దృష్టి పెట్టాలన్నారు. దేశ సంపదంతా మార్వాడీలు, గుజరాతీలే తీసుకుంటున్నారని, 25% ఎస్సీ, ఎస్టీలు ఉంటే, ఒక్క శాతంలోపు రుణాలు ఇస్తున్నారని అన్నారు. 50 శాతం జనాభా వున్న ఓబీసీలకు 2% లోపు బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయాన్నారు. 75 శాతం అప్పులు గుజరాతీలు, మార్వాడీలకె ఇస్తున్నాట్టు పేర్కొన్నారు. భవిషత్తులో జగన్ మళ్లీ రాదని, ముఖ్యమంత్రి కాలేదని, ప్రజలకు కాంగ్రెసే ప్రత్యామ్నాయం అని ఆయన అన్నారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం నైవేద్య విరామం అనంతరం సుపథం మార్గం గుండా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. రైల్వే శాఖ సహాయ మంత్రికి టీటీడీ పాలకమండలి సభ్యులు శాంతారామ్, నరేష్ కుమార్ కు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు.



## స్కూల్ బస్సులు వ్యాన్లు రికార్డులు తనిఖీలు




**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్ బస్సుల రికార్డులు, పర్మిట్‌తనిఖీ చేచారు. గూడూరు పోలీస్ మోటార్ వెహికిల్ అధికారులు సంయుక్తంగా స్కూల్ బస్సులు తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్సుల లీగల్ కండిషన్స్, బస్సుల ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తనిఖీ చేచారు. డ్రైవర్స్ అర్హతలు.డ్రైవింగ్ లైసెన్సు , వాహనం నడుపుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, పిల్లలు బస్సు ఎక్కినప్పుడు దిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, స్కూల్ బస్సులకు పర్మిట్స్ నడుపు రాదని, అలాంటి వాహనాలు ఏదైనా ఉంటే వాటిని సీజ్ చేసి ఆర్టీవోకు పంపుతామని తెలిపినారు. స్కూల్ బస్సులో వేగంగా నడిపితే అలాంటి డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం మరియు స్కూల్ బస్సులు 40 మించి వేగం ఉండరాదు అని తెలిపారు. స్కూల్ పిల్లలు భద్రత దృష్ట్యా స్కూల్ యాజమాన్యం ఎప్పటికప్పుడు డ్రైవర్ పై నిఘా పెట్టాలి. స్కూల్ బస్సులో యందు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే వాళ్ల మీద కూడా చర్యలు ఉంటాయి అని చెప్పుతూ 4 బస్సులు కి ఫైన్ కూడా వేసారు. ఈ కార్యక్రమంలో గీతా కుమారిడీఎస్పీ. ప్రభాకర్ రావు ఎంవిఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల కబడ్డీ టోర్నమెంట్



**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహించడం లక్ష్యంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కౌశిల్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో అదాని క్రిష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కబడ్డీ గ్రౌండ్‌లో అంతర్ ప్రభుత్వ పాఠశాలల కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను అదాని క్రిష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ పర్యావరణ, భద్రతా విభాగం హెడ్ కౌశల్ సింగ్ ప్రారంభించగా, హెడ్ ఫైనాన్స్ గుడివాడ శ్రీకాంత్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందించారు. 12 జట్లు, 120 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో గుమ్మళ్లదిబ్బ ప్రభుత్వ పాఠశాల జట్టు విజేతగా, యంగ్ బుల్లెట్స్–ఎ జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేత, రన్నరప్ జట్ల ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ అందించి ఘనంగా సత్కరించారు. అదాని ఫౌండేషన్, అదాని క్రిష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ విద్యార్థులకు సమూహ ప్రేరణను అందిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఓ ముందడుగు అని అదాని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## ప్రమాదాలను అరికట్టేందుకు హెచ్చరిక బోర్డులు: సీఐ



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ని హోలీ క్రాస్ సెంటర్ రోడ్డు ప్రమాదాలక నిలయంగా ఉండడతో ప్రమాదాలను అరికట్టేందుకు శనివారం సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి క్రిష్ణా ఎసై.బ్రహ్మనాయుడు, తమ సిబ్బందితో రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండ ఉండేందుకు పోలీస్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. సి.ఐ. మాట్లాడుతూ రోడ్డుకు ఇరు వైపుల పలు వాహనాలు గంటల తరబడి ఆపడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నామని అన్నారు. రోడ్డు ప్రక్కన ఆపిన లారీలకు జరిమాన విదించారు. ముఖ్యంగా హోలీ క్రాస్ సర్కిల్ ప్రధాన కూడలి ఇటు చెన్నై నెల్లూరు, శ్రీకాళహస్తి కి పోయే వాహనాలు దానిక తోడు కంపెనీల బస్సులు, ఎక్కువ కావడంతో ఈ యొక్క మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాకుండ మేటారు బైకు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు.

## ఘనంగా మాతృ బాషాదినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృ భాషాదినోత్యవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృ బాష దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన నాట్యాలు పద్యాలు నాటికలు జానపదగేయాలు బుర్రకథలు వకృత్వపోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్ధ/లకు శనివారం బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధసేవాసంస్థచే బహుమతులు అందచేశారు. సంస్థ అధ్యక్షులు, యస్సి,యస్టి అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ జన్మనిచ్చినతల్లిని, పుట్టిపెరిగిన ఊరిని, మాతృభాషని మరువరాదని దేశ భాషలందు తెలుగులెస్స అని పలికిన మహనీయుల తేనె పలుకులు గుర్తుచేసారు. ఈ ఊరు మాతాతయ్య నివాసియని తెల్పారు.



తెలుగు ఉపాద్యాయులు అమర్నాద్, శేషయ్య మాతృభాష విశిష్టతను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుకర్, విద్యాకమిటి చైర్మన్ బండి మురళీకృష్ణ పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంధి పాల్లొన్నారు.

## కైలాసదామంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్






**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు కైలాసపురంలోని కైలాసదామంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కైలాసపురం లోని కైలాసదామంను పరిశీలించారు. సుందరీకరణ పనుల్లో భాగంగా మొక్కలు నాటారు. తన విరాళంతో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ క్రిమియేషన్ యంత్రాలు పరిశీలించారు. కైలాసదామంలో పనులను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, కైలాస గ్రామం అభివృద్ధి కమిటీ ఇతర సంఘాల సభ్యులు, స్థానిక పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ఫెమ్ ఫెస్ట్



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో జాతీయ స్థాయి ఫెమ్ ఫెస్ట్ శనివారం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు, నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల మొదటి సంవత్సరం విద్యార్థినీలు హాజరైనారు. వివిధ ఈవెంట్స్ పోస్టర్ ప్రెజెంటేషన్, పెయింటింగ్, ఫ్యాషన్ షో, ఫ్యాన్సీ డ్రస్, నృత్యం, నిప్పు లేకుండా వంట చేయడం, ఫ్లాష్ మాబ్ మొదలగు ఈవెంట్స్ లో 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు మహిళా వేదిక కో ఆర్డినేటర్ వి. స్వర్ణ మాట్లాడుతు మహిళా సాధికారత ("ఫెమ్ఫెస్ట్") చాలా పెద్ద జాతీయ స్థాయి ఈవెంట్, ఇందులో మహిళా సాధికారతపై దృష్టి సారించే అంశాలు ఉన్నాయి. "ఫెమ్ఫెస్ట్" అనేది మహిళల సాధికారత, నెట్వర్కింగ్ మరియు వేడుకలపై దృష్టి సారించే వివిధ కమ్యూనిటీ–ఆధారిత ఈవెంట్లను సూచిస్తుంది. ఈ ఈవెంట్లు తరచుగా వినోదం, వర్క్షాప్లు మరియు చర్చలను కలిగి ఉంటాయి మహిళా సాధికారతకు సంబంధించిన జాతీయ స్థాయి సంఘటనలు మరియు ప్రభుత్వ విధానాలపై ప్రసిద్ధ వార్తా సంస్థలు నివేదిస్తాయి. కమ్యూనిటీ ప్లాట్ఫారమ్లు:సోషల్ మీడియా, కమ్యూనిటీ వెబ్సైట్లు స్థానిక "ఫెమ్ఫెస్ట్" ఈవెంట్లపై సమాచారాన్ని అందించగలవు. ఈ సమాచారం ఉపయోగకరంగా ఉంటుందని నేను ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. జె వి భాస్కర్ మాట్లాడుతు విద్యార్థులు తరచుగా పోటీ కార్యకలాపాలలో పాల్గొనాలని, పోటీ లో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఓ కొండారెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర... ఇంటింటికి డస్ట్‌బిన్‌ల పంపిణీ

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి టిడిపి నాయకులు చేపట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలని ప్రతిష్టాత్మంగా తీసుకొని ప్రతి చివరి శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త సేకరణలో భాగంగా డస్ట్ బిన్ ల కార్యక్రమాన్ని పంచాయతీ స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి డస్ట్ బిన్‌లను అందజేశారు. అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని, తద్వారా గ్రామాలు బాగుంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటింటికి డస్ట్‌బిన్‌ల పంపిణి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, పార్టీ నాయకులు నాదముని శెట్టి, రవిచంద్ర, శివ, సుబ్బయ్య, బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కిరణ్, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

